# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn., Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council Vide G.O. Ms.No. 287 GAD Dt. 09.07.1997

**(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)**

Chennupati Bhavan,Gaganmahal Road No.7, Domalguda, Hyd.-29;Ph .No: 27677242 Fax No: 27650366. email: utftelangana2014@gmail.com

అధ్యక్షులు : ఎ.నర్సిరెడ్డి,ప్ర.ఉ. 9490300678

ప్రధానకార్యదర్శి : చావ రవి,స్కూ.అ. 9490300571


ప్రచురణార్థము

**Date: 26-10-2016**

## రాష్ట్రంలో నోడిటెన్షన్ విధానాన్ని కొనసాగిస్తామన్న విద్యామంత్రి ప్రకటనకు

## - TSUTF హర్షం

రాష్ట్రంలో ప్రస్తుతమున్న 'నోడిటెన్షన్' విధానాన్ని కొనసాగిస్తామన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి కడియం శ్రీహరిగారి ప్రకటన ప్రగతిశీలమైనదని, దీనిని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వాగతిస్తోందని టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, చావ రవిలు ఒక ప్రకటనలో తెలిపారు. బాలికా విద్య అంశంపై అధ్యయనం చేయటానికి ఏర్పాటు చేసే కేబ్ ఉపకమిటీకి శ్రీ కడియం శ్రీహరి చైర్మన్‌గా నియమించటాని పట్ల వారు అభినందనలు తెలిపారు. బాలికావిద్య సంస్థలపై అపార అనుభవమున్న శ్రీహరిగారి నేతృత్వంలో దేశంలో బాలికావిద్య అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతారని ఆశిస్తున్నామని వారన్నారు. 25.10.2016నాడు ఢిల్లీలో జరిగిన కేబ్ కమిటీ సమావేశంలో డిటెన్షన్ విధానం వలన పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతారని, ఇది వారి విద్యాహక్కును కాలరాయటమేనన్న విద్యామంత్రిగారి అభిప్రాయాలను వారు స్వాగతించారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరం నుండి పూర్వ ప్రాథమిక విద్యను కూడ ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని వారు కోరారు.

(ఎ.నర్సిరెడ్డి)
అధ్యక్షులు

(చావ రవి)
ప్రధాన కార్యదర్శి